# తప్పులు, నేరాలు కావు!

అలా చూస్తే, తెరెసా మాటల్లో ఒకటికూడా సిష్టూరంగా లేదు. ఆమె వాటిని చెప్పినప్పుడు ఆమె ధ్వని కఠినంగాకూడా లేదు.

శాంతమైన స్వభావం కల తెరెసా పలికిన మాటల్లో పినయం కూడా ఉంది. అతన్ని గురించి ఆమెకు పిలాపమే. కాని అతన్ని అవమానించాలని ఆమెకు తలపు ఉన్నట్లు ఆమె మొహంలో ఎటువంటి గుర్తూ కనిపించలేదు.

' చీ ' అని అగ్నిలాగ మండిపడి అతని మీద ఆమె ఉమ్మేసినా లేక 'డామిడ్' అని తిట్టినాకూడా పరవాలేదని నాగరాజన్ కి అనిపించింది. అటువంటి అనుభవాలతో అతనికి చాలా పరిచయం ఉంది.

అటువంటి సమయాల్లో తన్ను ఎలాగ కాపాడుకోవాలని అతనికి తెలుసు. అతని అంతస్తు, పలుకుబడి, అధికారం, వయసు, హోదా - ఇవన్నీ లేకపోతే వాటిలో ఒకటి అతనికి సాయంగా నిలబడుతుంది. ' ఐతే ఇక ఏం చేసి ఏం లాభం? ఈ తలవంపుని భరించవలసిందేనా? నాకు ఎప్పటికీ బుద్ధి రాదే . . ' అని అతను మనసుకు కలిగే జంకుతో బాధ పడినప్పుడు అతని



కళ్ళు చెమ్మగిల్లాయి. ఈ అవమానంతో తనకే తన మీద ఏర్పడిన ఏవగింపుతో అతను పిరక్తి చెంది తన గురించి ఆలోచించారు:

" చీ! నేనేం మనిషిని! నాకు ఏభై సంవత్సరాలు నిండబోతున్నాయి. నాకంటే పొడుగాటి కొడుకూ, కాలేజిలో చదువుకున్న కూతురూ ఉన్నారు; వాళ్ళకే పెళ్ళై ఉంటే నేను నలుగురు పిల్లలకి తాతగా ఐ ఉంటాను! చీ, నేనేం మనిషి!" అని కటువుగా దంతాలు కరుచుకున్నారు. రెండు చేతులూ కోటు పాకెట్లలో దోచుకొని, కన్నులు మూసి, అలాగే కూర్చిలో వాలిపోయి, తన్ను మరిచి, " What a shame! " అని మునుగుతూ తలని ఇలా అలా ఊపారు. అతనికి ఇక ఏం చెయ్యాలో తెలియలేదు . .

తెరెసా మొహం అతని జ్ఞాపకంలో మళ్ళీ వచ్చింది.

కొంచం సమయం ముందు . .

మొహం బాగా ఎర్రబోయి, ఆమె జుత్తు నుదుట మీద పొరలుతుంటే, పెదిమలు అగ్నిని తాకినట్లు అదురుతుంటే, కళ్ళలో నీళ్ళతో . .

" Please! Leave me alone! I regret for everything," అని అతన్ని పిడచి దేహమంతా వొణుకుతుంటే ఆమె నిలబడిన దృశ్యం . ... .

తన కన్నులనుండి ప్రవాహించే కన్నీరు తుడుచుకోడానికి ఆమె బయటకు రుమాలు తీసేముందే గభీమని ఆ నున్నుపైన గాజు మేజాపై పడి ఇంకా అలాగే ఉన్న ఆ రెండు కన్నీరు బొట్టులు . .

అతని ఎదుట తను ఏడ్చిన అనాగరక ప్రవర్తనకి క్షమాపణ కోరుతూ "I am sorry ." . అని తనకు తనే చెప్పుకుంటూ ఆ రుమాలుతో తన మొహం కప్పుకొని అక్కడనుంచి తన గదికి ఆమె పరుగెత్తి పెళ్ళిందే - అదిగో ఆ చెప్పుల సందడి ఇప్పుడే ఆగి తన కుర్చీలో మె వాలిన సబ్దం . .

అతని చెవిలో ఆమె పలికిన పలుకులూ, అతని మనసులో ఆమె అవమానంతోనూ, దుఖంతోనూ పరుగెత్తిన ఆ దృశ్యాలూ - ఈ కొన్ని నిమిషాలలో - మళ్ళీ మళ్ళీ గుర్తుకి వస్తున్నాయి.

ఆమెకి ఎంత ఉదారమైన మనసు! ! ఎటువంటి హృదయం! అవన్నీ తలుచుకుంటే అతని మనసు ఇంకా ఎక్కువగా బాధ పడుతోంది .

' నేను ఇలాగ ప్రవర్తిస్తాను అని ఆమె కలలోకూడా అనుమానించి ఉండదు ' అనే తలపు రాగానే అతనికి తన తల రెండుగా చీలి పోవాలనిపించింది.

ఒక నిమిషంలో తనకి ఏర్పడిన ఆ అవమానం అతను భరించలేకున్నారు.

' ఇక తెరెసాకి ఎలా సమాధానం చెప్పగలను? ఆమె మనసుని ఎలా మార్చడం? ఆమెకు నామీద మళ్ళీ ఎలాగ మర్యాద కలుగుతుంది?

అంతే, మరేం లాభం లేదు . . ఎంత పెద్ద నష్టం! ' నాగరాజన్ మళ్ళీ మళ్ళీ నిట్టూర్పు వదులుతున్నారు . . దేహమంతా



కారుతున్న చెమటను తుడుచుకుంటున్నారు . . . . ఎక్కడైనా పెళ్ళి బాగా ఏడవాలనిపిస్తోంది ...

కొన్ని రోజులుగా తనకు ఆమెపై ఏర్పడిన చాపల్యాన్ని - మె పైఖరి, నడవడి, చిరునవ్వులు, ఆదిథ్యం, అన్నిటికంటే తన వయసూ, తను ఆమెపై చూపిన సానుభూతి వల్ల ఆమె తన్ను ఒక తండ్రిగా భావించి తన జీవితంలోని నష్ట కష్టాలని బహిరంగంగా చెప్పినప్పుడు దాన్ని అపార్థం చేసుకొని ఆమెకు తనపై వాంఛ ఉన్నట్లు భావించి తను చేసిన వక్ర చేష్టను తలుచుకుంటే అతని మనసు మళ్ళీ మళ్ళీ కలవరపడుతోంది.

అటువంటి ఒక పిచ్చి నమ్మకంతోనే ఆమె అడ్డం చెప్పదు అనే భావంతో అతను అలాగ ప్రవర్తించారు.

ఈ పాత పదిరోజులూ మామూలుగా అతనికి భోజనం తీసుకొనివచ్చే కన్నయ్యా చెప్పకుండా పారిపోయాడే, ఆ రోజు నుంచి - ప్రతీ దినం - లంచ్ టైములో తెరెసా, నాగరాజన్ కలిసి భోజనం చేస్తున్నారు.

మధ్యాన్నం ఆఫీసులోనే నాగరాజన్ భోజనం చేసే అలవాటుకి కారణం కన్నయ్యాపే. వాడు అతని ఇంట్లో పని చెయ్యడానికి రావడానికి ముందు - రెండు సంవత్సరాల వరకు - అతను లంచు కోసం మధ్యాన్నం ఇంటికి పెళ్ళేవారు; ఐతే, ఇంటికి పెళ్తే,

' భోజనం అయింది, ఇక వెళ్దాం ' అని పిలవుతుందా? కొంచం రెస్టు తీసుకోవాలి; కొంతసేపు నిద్రపోవాలి; మళ్ళీ ఆఫీసుకి రావడమంటే బైము నాల్గు గంటలు ఐపోతుంది.

ఐతే నాగరాజన్ ఎన్ని గంటలైనా ఆఫీసుకి రావచ్చు, వెళ్ళవచ్చు; అతన్ని ఎవరూ అడగరు. ఆ కంపెనీ యజమానుడి తరువాత అతనికే అధికారం - కాని కొన్ని విషయాల్లో యజమానుడికంటే అతనికి బాధ్యత ఎక్కువ. ఇరవై ఐదు సంవత్సరాలుగా ఈ కంపెని ప్రధాన కార్యాలయంలో పని చేస్తూ ఈ రాష్ట్రమంతా అనేక శాఖలని సృష్టించి ప్రస్తుతం కంపెని ఉండే అంతస్తుకి కారణం నాగరాజనే అని చెప్తే అతని మీద యజమానుడికి ఎటువంటి నమ్మకమూ అభిమానమూ అని బోధపడుతుంది.

గన్నయ్యా నాగరాజన్ ఇంట్లో నివాసం ఉన్నప్పుడు ప్రతీదినం ఆఫీసుకి వచ్చి అతనికి తనే భోజనం వడ్డించేవాడు. నాగరాజన్ ఇంటికి వెళ్ళి భోజనం చెయ్యడానికి కారణం అతనికి స్వయంగా వడ్డించుకోవడం అలవాటు లేదు; అది నచ్చదు కూడా.

గన్నయ్యా నాగరాజన్ ఇంటి పనిమనిషి లేక వంటవాడు అని అందరూ అనుకుంటున్నారు, కాని వాడు నాగరాజన్ అత్త కొడుకు అనో, అతని బాల్య స్నేహితుడనో చాలా మందికి తెలియదు. గన్నయ్యా ప్రవర్తన చూస్తే కూడా అది ఎవరికీ తెలియదు.



గన్నయ్యాకి కుటుంబం, పెళ్ళి, ఇల్లూ, బంధువులూ - ఇవేమీ లేవు.

బంధువుల ఇళ్ళలో - అతన్ని బంధువు అని స్వీకరించేవారిదగ్గర - కొన్ని రోజులు ఉంటాడు; అక్కడ ఉన్నంతవరకూ ఒక పక్కబలంగా పని చేస్తాడు. పిల్లలకి పరిచారికలాగ పిలుస్తే వెంటనే వస్తాడు. తోటలో మొక్కలు పాతుతాడు; బట్టలు ఉతుకుతాడు; బజారుకి వెళ్తాడు; కట్టలు కొట్టుతాడు; మూటలు మోస్తాడు; వినోదంగా మాట్లాడుతూ ఉంటాడు.

"ఏమీ చెప్పకుండా పారి పొయ్యాడే ఆ రాస్కల్," అని ఇప్పుడు దంతాలు కరచుకుంటున్న నాగరాజన్ తను ముందు చేసిన పనికి మూల కారణం వాడే అని వంకరటింకరగా తన నేరాన్ని గన్నయ్యా మీద మోపడానికి ప్రయత్నిస్తున్నారు.

" ఆ వెధవ ఎప్పటిలాగ లంచు తెచ్చి ఉంటే ఆమె నాతో ఇంత దగ్గరగా మెలిగి ఉండదే . . " అనే ఆలోచన రాగానే గన్నయ్యా గురించి పాత జ్ఞాపకాలు అతనికి గుర్తులో వచ్చాయి . . . . .

రెండు సంవత్సరాల ముందు - ఒక రాత్రి - తన ఇంటికి తిరిగి వచ్చిన నాగరాజన్ కారుని షెడ్డులో పెట్టడానికి తిరిగినప్పుడు షెడ్డు మూల గడ్డం, మీసాలూ, చింపిరి తలతో ఒక మనిషి లేచి

సిలబడడం చూసారు; కారు లైటు ఆర్పకుండా, తల బయట చాటి "ఎవరక్కడ? " అని బెదిరిస్తునట్లు అడిగారు.

"నేనే, ˘న్నయ్యా, నన్ను పోల్చు˘లేరా - అల్లుడుగారూ?" అని వాడు తన్ను రహస్యంగా పరిచయం చేసుకోడం చూసి నాగరాజన్ బాధ పడ్డారు.

"ఇదే మిట్రా పేషం? రా . . రా . . ఇంట్లోకి రా . . ." అని వాడిసి ఇంట్లోకి తీసుకొని వెళ్ళి అందరికీ పరిచయం చేసి, తమతోనే ఉండమన్నారు. కొన్ని రోజుల్లోనే ˘న్నయ్యా కుటుంబానికి చాలా అవశ్యమైన మసిషిగా మారిపోయాడు.

ప్రారంభంలో వాడిసి తమ ఇంటిలో చేర్చుకోడం గురించి నాగరాజన్ బంధువులందరు అతన్ని హెచ్చరించారు.

కాని నాగరాజన్ వాటిసి లెక్క చెయ్యలేదు. అంతేకాక ˘న్నయ్యాసి తన ఇంట్లో చేర్చుకోడం తన బాధ్యత అని అతసికి తోచింది. కాని ఆ కారణాలు అతను బహిరంగంగా ఎవరితోనూ చెప్పలేదు.

ఆ పాతకాలపు బాల్య స్నేహితుల మధ్య ఏర్పడిన అనుభవాలని తను ఒంటరిగా ఉన్నప్పుడు నాగరాజన్ వాడితో పంచుకొని ఆనందించేవారు.

రోజుల్లో ˘న్నయ్యా చాలా అమాయకుడుగా ఉండేవాడు; ఏమీ తెలియసి వాడికి సిగరెట్టు కాల్చడం, సారాయి తాగడం - ఇటువంటి



చేష్టలలో వాడు అలవాటు పడడానికి నాగరాజనే కారణం. దాన్ని అతను మరిచిపోలేదు; ఐతే ఆ తరువాత అవన్నీ ఒక వయసులో ఏర్పడే అవలక్షణాలు అని అతను గ్రహించి వాటిసి వదలిపెట్టిన తరువాత, తన వలన పాడైన ˘న్నయ్యా వాటిలో ఇంకా లోతుగా ముసి˘ పెనుగులాడడం చూసి నాగరాజన్ తను తప్పు చేసానని ఆవేదన పడుతున్నారు.

ఐతే అవన్నీ మహా పాపాలు అనే దృష్టితో నాగరాజన్ ˘న్నయ్యా గురించి పిచార పడలేదు; ఇటువంటి కళంకంకి బలి అయే మనుషులు తమ జీపితంలో అన్ని మర్యాదలూ పోగొట్టుకొని నాశమవుతున్నారని అతనికి వాడి మీద సానుభూతి ఏర్పడింది.

ఇప్పుడుకూడా నాగరాజన్ ఎప్పుడైనా పార్టీలలో లేకపోతే ఇంటిలోకూడా సారాయి తాగుతారు; అది ఎవరికీ తెలియదు. నాగరాజన్ సిగరెట్టు కాలుస్తారు; పర స్త్రీలను కామోద్రేకంతో చూస్తారు. అన్నిటిలోనూ ఒక హద్దు, పరిమితి లేకపోతే మసిషి తల కిందుగా పడిపోవడం తప్పదు.

అలాగ పడిపోయినవాడు కన్నయ్యా; వాడి గతికి ఒక పిధంగా తనే కారణమా అని నా˘రాజన్ అప్పుడప్పుడు వాడిని చూసి సిట్టూర్పు వదులుతారు. తక్కిన వారి దృష్టిలో లేక సామాజి˘ రంగంలో వాడికి ఏ మాత్రం మర్యాద లేకపోయినా నాగరాజన్ ˘న్నయ్యాసి తన మనసులో తన సమానం˘నే చూసేవారు;

వాడు కూడా ఆ హద్దుని దాటక అతనితో సమానంగా మెలుగుతున్నాడు.

ఎప్పుడైనా తను సారాయి తాగుతున్నప్పుడు నాగరాజన్ వాడిని పిలిచి సారాయి ఇస్తారు; వాడు దాన్ని పెద్ద గౌరవంగా భావిస్తాడు. ఇతే అప్పుడుకూడా, సిగ్గుతో ఒక మూల సిల్చొని గ్లాసులో రహస్యంగా సారాయి తాగుతాడు; " ఇకా చాలు . . చాలు . . " అని అంటూ గ్లాసుని పెట్టేసి పరుగెడతాడు.

అడిగితే " ఇవన్నీ నాకు వొద్దు . . ఒక రెండు రూపాయిలు ఇవ్వు . . ఎందుకు ఇది వేస్ట్ చేస్తావ్?" అని బదులు చెప్పి డబ్బుతో బయటకి వెళ్తే మళ్ళీ రాత్రి ఎప్పుడు వచ్చి షెడ్డులో పడుకున్నాడు అని ఎవరికీ తెలియదు.

ఎవరికీ తెలియక నా˘రాజన్ అప్పుడప్పుడు వాడికి డబ్బు కూడా ఇస్తారు.

వాడు అతనికి అన్నం వడ్డించినప్పుడు అతనికి చాలా తృప్తిగా ఉంటుంది. ఇంటిలోకూడా కొన్ని సమయాల్లో వాడే అతనికి వడ్డిస్తాడు.

నాగరాజంగారి భార్య లావుగా ఉంటుంది; ఆమెకు గఖీమని వ్యాధి వచ్చేస్తుంది; వీలయినంతవరకు ఆమె ఈజిచేర్ నుంచి లేవకూడదు అని నా˘రాజన్ ˘ోరి˘.



కొన్ని సార్లు డ్రైవరు లేకపోతే ˘న్నయ్యాతో నా˘రాజన్ కారులో వెళ్ళినప్పుడు వాడితో తమాషాగా మాట్లాడుతారు. అటువంటి సమయాల్లో వాడు అతన్ని ' రా ' అని కూడా పిలుస్తాడు. అది చాలా సహజంగా, శృతి తప్పకుండా ఉంటుంది.

" ఒరే ˘న్నయ్యా, మన సెక్రెటరీ అమ్మగారు ఎలాగ ఉన్నారు? " చీర కట్టని ఆ ఏంగ్లో ఇండియన్ యువతి కనిపించినప్పుడు వాడు సిగ్గుతో నిలబడడం అతను చాలా రోజులు గమనించారు.

అటువంటి సమయాల్లో వాడు ఉత్తికే నవ్వుతాడు.

"చెప్పు . . నీకేం అనిపిస్తుంది - దాన్ని చూస్తే? "

" నాకేం అనిపిస్తూందా? " వాడు గడ్డం రొమ్ము మీద తాకుతున్నట్లు తల వొంచాడు; తరువాత ఒక పిచ్చి నవ్వు నవ్వి " నీవేం వదలిపెడతావా? నాకు తెలుసురా . . " అని మోచేయిని తాకుతూ బొల బొలమని నవ్వాడు.

" ఛీ! ఛీ! అదేం కాదు. నువ్వేంటి నేను ఆ పాత రోజుల మనిషి అనుకున్నావా? నేను ముసలివాడైపోయానురా!" అంటారు నా˘రాజన్.

"అంటే . . దానికి నీ మీద ఒక కన్ను ఉంది . . నాకు తెలుసు! " అని కన్నుగొట్టి వాడు అతన్ని సంతోషపెట్టాడు.

' ఆ వెధవే నాకు ఈ ఐడియా ఇచ్చాడేమో! '

ఇంతకీ ఇంత అంతరంగంగా మాట్లాడే మనిషి ఆమె ఎదుట తన నడుము కట్టిన తువ్వాలుని తీయకుండా, తల ఎత్తక, అతనికి అన్నం వడ్డిస్తాడు. అతను భోజనం చేసే పళ్ళెంని చూసి అతని నోటికి ఏది రుచిగా ఉందని అర్ధం చేసుకొని అతను అడగడానికి ముందే అది వడ్డిస్తాడు.

కన్నయ్యా అతనికి సేవ చెయ్యడం తెరెసా చూసి ఉంది.

అందువలనే ఒక సారి కన్నయ్యా రాకపోతే నాగరాజన్ డ్రైవరు అన్నం వడ్డించడం తెలియక తికమకలు పడుతుంటే . . . నాగరాజన్ వేసిన కూతలో భయపడి, చేతిలో ఉన్నదేమో కింద పడేసిన తరువాత, ఇతను ఏమీ తినక ' దీన్నీ తీసుకొని వెళ్ళు ' అని కేకలు వేసి, ఆ నాడు హోటలునుంచి టిఫను ఆర్డర్ చేయడం చూసిన తెరెసా, మరు నాటి మధ్యాన్నం అతను తనే అన్నం వడ్డించుకోడం చూసి .. . .

"మీకు అభ్యంతరం లేదంటే నేను మీకు అన్నం వడ్డించనా?" అని వినయంతో అడిగింది.

అప్పుడు కూడా నాగరాజన్ కి కన్నయ్యా జ్ఞాపకంలో వచ్చాడు:

" దానికి నీ మీద ఒక కన్ను ఉంది . . నాకు తెలుసు! "

నాలుగు సంవత్సరాలుగా తన దగ్గర స్టెనోగా పని చేస్తున్న తెరెసాని అవాళే అతను అలాగ ఒక చూపు చూసారు.

" You look nice today! " అని అతను ఆమెను పొగడారు.



"థేంక్ యూ " అని ఆమె బదులు చెప్పింది.

అవాళ తనతో లంచు టైములో కూర్చోమని అతను ఆమెను పిలిచారు.

తను టిఫను బాక్సు లో తెచ్చిన తుల్యమైన ఆహారాన్ని అతనితో కూర్చొని తినడానికి ఆమె వెనకాడింది. కాని అతను నొక్కి చెప్పడంతో అతని ఎదుట కూర్చొని ఒకే మేజా మీద భోంచేసింది.

అప్పుడే ఆమె కన్నయ్యా గురించి అడిగింది: " Where is that man? "

" ఆ వెధవ ఐదు వందల రూపాయలు దొంగలాడి, ఏమీ చెప్పకుండా, పారిపోయాడు, " అని కోపంతో నాగరాజన్ కేకలు పెట్టారు.

" ఐదు వందలు రూపాయలా? అంత సొమ్మని మీరు పని మనుషులు చూసేలాగ పెట్ట వచ్చా?"

" వాడేం పని మనిషి కాదు; నా కజిన్!"

" Oh, I am sorry! "

" పరవాలేదు, దొంగ వెధవకి పని మనిషి అనే టైటిలు కొంచం ఎక్కువే . . "

" Poor man! " అని ఆమె వాడికోసం విచార పడడం నాగరాజన్ కి వింతగా కనిపించింది. " He was very nice and helpul . ." అని ఆమె తనలో తనే చెప్పుకుంది.

నాగరాజన్ ఒక నిట్టూర్పు వదిలారు.

నాగరాజన్ తనకు వచ్చిన భోజనం ఆమెతో పంచుకున్నారు. అతను ప్రేమతో ఇచ్చినది ఆమె కృతజ్ఞతతో తీసుకుంది. ఆమెకూడా ˘న్నయ్యా లాగే చాలా కనికరంతో అతని రుచి, ఇష్టం తెలుసుకొని అన్నం వడ్డించింది. అతనుకూడా అధికారంతో ఆమె టిఫన్ బాక్సులోనుంచి కావలసింది అడిగి తీసుకున్నారు.

ఆఫీసు సంగతులు తప్పిస్తే మరేమీ మాట్లాడని వాళ్ళిద్దరూ ఈ లంచు టైములో సర్వసాధారణమైన విషయాలూ, సొంత ప్రశ్నలూ పరివర్తన చేసుకోడం ఆరంభించారు.

ఇంతకు ముందు ఏయిర్ కండిషన్ రూములో అతనికోసం వేసిన ఈజి చెయిర్లో, లంచు తరువాత విశ్రాంతి తీసుకొనే మనిషి, ఈ పది రోజులుగా, ఈజీ చెయిర్లో ఆనుకొని మేజా దగ్గర కూర్చున్న తెరెసాతో ఏమేమో మాట్లాడుతూ ఉన్నారు.

ఆమె తన గురించి ఏమీ దాచక తన నమ్మకానికీ, మర్యాదకీ పాత్రమైన ఒక పెద్ద మనిషికి కృతజ్ఞత చూపుతున్నట్లు మనసు విప్పి మాట్లాడింది; పసిపాప లాగ నవ్వింది; తన నవ్వు, సంభాషణ వలన అతనికి సంతోషమని అతన్ని ఇంకా సంతోషపెట్టాలని బాగా నవ్వింది. తనకి ఒక సహృదయులు దొరికారని పరవశపడింది. అతను ఆమె మాటలు మాత్రం కాదు, ఆమెను కూడా పూర్తిగా ఆనందించారు. ఆమె నవ్వు, సౌమ్యం, సరళమైన ప్రవర్తనని అతను ఒక యువతి మోహంలో పడి



సాహచించుస్తునట్లు భావించి, మెల్ల మెల్లగా, క్రమంగా మె ప్రేమలో తన్ను పోగొట్టుకోడానికి సిద్ధమయ్యారు.

కొన్ని రోజుల ముందు ఇక రాబోయే వారంలో తన పుట్టినరోజు పార్టీకి తెరెసా అతన్ని ఆహ్వానించింది. ఈ నాల్గు సంవత్సరాలలో అతనికి ఒక స్వీట్ ఇచ్చి అతని దగ్గర ఆశీర్వచనం తీసుకోడం తప్ప అతన్ని ఆమె ఎప్పుడూ విందుకి పిలవలేదు. అందుకు కారణం ఈ నాల్గు సంవత్సరాలు ఆమెకు యజమానుడి స్థానంలో ఉన్న మనిషి ఇప్పుడు ఆమెకు మంచి స్నేహితుడుగా ఉన్నారు అనే సహజమైన తలపే. కాని దాన్ని నాగరాజన్ అపార్థం చేసుకున్నారు.

" Will it be a cocktail party? " అని అతను కన్ను కొట్టి అడగగానే-

" Of course! మా అమ్మ, నాన్నగారు - ఇద్దరికి తాగడానీ పర్మిట్ ఉంది," అని తెరెసా చెప్పింది.

" నువ్వు ఎందుకు పర్మిట్ తీసుకోకూడదు?" అని నా˘రాజన్ అడిగారు.

" No! నేను తాగను, " అని తెరెసా జవాబు చెప్పింది.

" చూడు, నీ పుట్టినరోజు పార్టిలో నేను నిన్ను తాగించుతాను," అని నాగరాజన్ అన్నారు.

ఆమె నవ్వుతూ " అలాంటి పార్టీలలో for the sake of company నేను కూడా తాగుతాను, " అనె చెప్పి ఇక క్రిస్తుమస్

పండుగ రోజుల్లో ఆమె తండ్రి ఎలాగ తన ఇంటిలో పిల్లలందరికీ వైను ఇస్తారని వివరంగా చెప్పింది.

వాళ్ళ ఆచారంలో తాగడం, ఆడవారూ, మగవారూ కలిసి డాన్సు చెయ్యడం ఎంత పరవశమైన అనుభవమని ఆమె కన్నులు మూసుకొని వర్ణించింది. అది చెప్పుతూనే గత సంవత్సరం తన పుట్టినరోజు పార్టీలో జరిగిన ఒక సంభవం అమెకు గుర్తుకు వచ్చింది. తన ప్రేమకూ, మర్యాదకూ పాత్రమై, చివరకు ఆమెను విడచిపోయిన ఒక boy friend గురించి ఆమె అతనికి చెప్పింది. అప్పుడు ఆమె ఆవేశంతో మాట్లాడింది; కాని తరువాత సర్దుకొని చిరునవ్వు నవ్వింది.

ఇవన్నీ నాగరాజన్ వేరే కోణంలో అర్థం చేసుకున్నారు.

ఆ కారణం వలనే కొంచం సమయం ముందు ఉల్లాసంగా, అలవాటుగా భోజనం చేసిన తరువాత ఆమె మేజ దగ్గర కూర్చొని తన హేండ్బేగ్ నుంచి ఒక చిన్న అద్దాన్ని తీసి తన పెదిమల రంగుని సరి దిద్దుతుంటే, తువ్వాలుతో తన చెయ్యి తుడుచుకుంటూ ఆమె వెనుక వచ్చిన నాగరాజన్ - -

కొంచం సమయం ముందు . .

మొహం బాగా ఎర్రబోయి, ఆమె జుత్తు నుదుట మీద పొరలుతుంటే, పెదిమలు అగ్నిని తాకినట్లు అదురుతుంటే, కళ్ళలో నీళ్ళతో . .



" Please! Leave me alone! I regret for everything,"
అని అతన్ని విడచి దేహమంతా వొణుకుతుంటే ఆమె నిలబడిన దృశ్యం . .. .

తెరెసా - మొహం - అతని మనసులో వచ్చి నిలబడింది.

టైము రెండయింది.

మధ్యాన్నం లంచుకి వెళ్ళి తిరిగి వచ్చే వేళకి ఉధ్యోగుల రాకపోకలు, ఆఫీసులోని టైప్ రైటర్ల సందడి, నాగరాజన్ ఉన్న ఏయిర్ కండిషన్ గదిని నింపాయి.

ఈ ఒక గంటలో నాగరాజన్ ఏడో ఎనిమిదో సిగరెట్టులు కాల్చి పారేసారు.

అతను తెరెసాను పిలిచే కాలింగ్ బెల్ ని నొక్కారు.

వెంటనే తెరెసా అతని ఎదుట వచ్చి నిలబడింది. నాగరాజన్ కి తల ఎత్తి ఆమెను చూడడానికి ధైర్యం లేదు; అతని తల ఒంగియే ఉంది.

" I am sorry - Teresa! "

ఆమె ఏం జవాబు చెప్పిందని అతనికి అర్థం కాలేదు. ఆమె ఇంకా ఏడుస్తూ ఉందా? తను ఉద్యోగాన్ని రాజీనామ చేస్తున్నానని చీటీ రాసి అతని మొహం మీద విసరడానికి సిద్ధంగా ఉందా? కలవరపడుతూ నాగరాజన్ ఆమెను తల ఎత్తి చూసారు.

ఆమె ఎప్పుడూలాగే, ఏమీ జరగనట్టు, కొంచ సమయం ముందు రుమాలుతో మొహం కప్పుకొని పరుగెత్తిన యువతి తను కాదన్నట్టు, ఒక చిరు నవ్వుతో. చేతిలో short hand Note Book, పెన్ సిలుతో వచ్చి నిలబడింది.

మె రాజీనామా చెయ్యదు అని అతనికి బోధపడింది. ఆమె తీరు చూస్తే డిక్టేషన్ కి తయారుగా ఉన్నట్లు తెలిసింది. ఆ నాడు చాలా పనులు - ఎన్నో ఉత్తరాలు రాయవలసి ఉన్నాయి అని ఆమెకు తెలుసు. ఇతే అన్నిటికీ ముందు ఒక ఉత్తరం తప్పకుండా డిక్టేట్ చెయ్యాలని నా˘రాజన్ ి ఇప్పుడే తటాలున తోచింది.

ొన్ని సమయాల్లో అతను నడుచుకుంటూ ఉత్తరాలు డిక్టేట్ చేస్తారు. అలాగ అతను ఇప్పుడు లేచి తలను వంచుకొని కుర్చీకి వెనుక నడిచారు. తరువాత తెరెసాను చూసి " Pease sit down " అనగానే ఆమె అతని మేజా ముందు ఉన్న కుర్చీలో కూర్చుంది.

" Dear Miss Teresa . . " అని అతని మాటలు విని -

" Yes, Sir? " అని ఆమె చెప్పి తల ఎత్తింది.

" Put it down! This is a letter . ." అని అతను చెప్పగానే మె మౌనంా రాయడం ఆరంభించింది. అతను తన తల తిప్పుకొని తన వీపు మాత్రం ఆమెకు కనిపిస్తున్నట్లు చెప్పారు:



" మిస్ తెరెసా, ఒక కూతురు లాగ నిన్ను భావించక నీ దగ్గర తగని రీతిగా ప్రవర్తించినందుకు నేను సిగ్గు పడుతున్నాను; నన్ను క్షమించడం లేక దండించడం నీ మనసే నిర్ణయించాలి నేను నీ తె˘్కలో - ఒక ఉన్నత స్థాయి నుంచి ఒక క్షణంలో కిందకు జారిపోయాను. అదే నాకు ఒక పెద్ద శిక్ష.

నేను ఎందుకు అలాగ ప్రవర్తించాను అని ఆలోచిస్తున్నాను .

నేను ఇలాగ తప్పు చెయ్యడం - ఇది మొదటి సారి కాదు. ఇప్పుడు నీ దగ్గర నా బలహీనతను ఒప్పుకోడం వల్ల ఈ నిమిషమే నన్ను పట్టుకున్న ఈ వ్యాధి నన్ను విడిచి వెళ్ళిపోతుందని నేను నమ్ముతున్నాను. నువ్వు వయసులో నా కంటే చిన్నదానివి, కాని నా కంటే గౌరవంలోనూ, ఘనతలోనూ, నీవే గొప్పదానివి అని నేను నమ్ముతున్నాను. అందువలనే పాప పరిహారం లాగ నేను నీ దగ్గర Confession చేసుకుంటున్నాను.

నీ దగ్గరలాగే నేను ఇతరుల వద్ద చాలా సార్లు తగని రీతిగా ప్రవర్తించి ఉన్నాను.

ప్రయాణాల్లో, సినిమా రం ాల్లో, ి ్కరిసిన ప్రజల ˘ంపుని నెపంగా పెట్టుకొని నేను తప్పు పనులు ఎన్నో చేసాను. కాని వాళ్ళందరూ ఏదో భయం, అనుమానం లేక మర్యాద వలన ఏమీ చెయ్యక ఊరుకుంటే నేను దాన్ని వాళ్ళ అంగీకారమని నమ్మేవాడిని. తరువాత దాని గురించి సిగ్గు పడే వాడిని. ఇప్పుడే

నాకు అర్ధమైంది: ఇది ఒక వ్యాధి. ఈ వ్యాధి నుంచి నీ ఘనతవల్ల నాకు స్పష్ఠత కలిగింది. నువ్వు దీన్ని మరచి ఒక తండ్రి మీ సంప్రదాయంలో ఒక కూతురికి ప్రేమతో ఇచ్చే ఒక ముద్దుగా భాపించాలని వేడుకుంటున్నాను. ఐతే నా అపరాధానికి తగిన శిక్షగా నాకు ఏర్పడిన పతనం చాలదు అంటే నువ్వు ఇచ్చే ఏ శిక్ష ఐనా నేను అంగీకరించడానికి సిద్ధంగా ఉన్నాను, " అని చెప్పి యాసంతో ఒక బాటసారి తను మోస్తున్న భారాన్ని దింపినట్టు నా˘రాజన్ మెను చూసారు.

తెరెసా కళ్ళను రెండు సార్లు తన రుమాలుతో ముట్టుకుంది. ఆమె కన్నులూ, బుగ్గలూ బాగా ఎఱ్ఱబడ్డాయి.

" దీన్ని టైపు చేసుకొని రా . . " అని ఆమెను పంపించిన తరువాత ఒక సిగరెట్టు కాల్చుతూ తన చోటనే నాగరాజన్ కూర్చున్నారు. తెరెసా టైపు చేసే సబ్దం వినిపించింది.

తెరెసా టైపు చేసిన కాగితాలను తెచ్చి మేజామీద పెట్టి అతని మొహాన్ని చూస్తూ నిలబడింది. అతను కళ్ళద్దాలని తీసుకొని ఆ ఉత్తరంలోని మొదటి వాక్యం My Respected Friend, అని చదివగానే ఆమెను చూసారు.

ఆమె వినయంతో తల వంచుకుంది.

అతను ఇంకా చదివారు: " మీరు నాకు డిక్టేట్ చేసిన ఉత్తరాన్ని టైపు చెయ్యక వేరొక ఉత్తరాన్ని టైపు చేసి మీకు



ఒప్పగించినందుకు నన్ను క్షమించండి. మీరు మీ మనసు విడచి మాట్లాడలనే నెపంతో నాకు ఈ ఉత్తరం డిక్టేట్ చేసారు. నా దగ్గర క్షమాపణ కోరుతున్న ఉత్తరం నా మూలంగానే మీరు రాయడంలో మీ తెల్ల మనసు నాకు బోధపడింది. మీ ఉత్తరంలో అర్ధపుష్టి గల వా˘్యం - నా తలపుని అలాగే ప్రతిబింభించినది ఇదే: ఒక తండ్రి మీ సంప్రదాయంలో తన కూతురుని ప్రేమతో . . అనే వాక్యమే. నేను అలాగ భావించి శాంతి పొందిన తరువాత మీరూ అలాగే చెప్పినది నాకు సంతోషంగా ఉంది. ఇది మీ పతనం కాదు. ఇది ఒక జారు . . ."

ఇక్కడ తెరెసా రాసిన ఆంగ్ల పదాల్ని మెచ్చు˘న్నట్లు నా˘రాజన్ ` Just a slip, not a fall ` అని తనలో చెప్పుకొని, ఆమెను చూసి, ఇంకా ఆ ఉత్తరంలో ఏముందో చదవసాగారు.

" మీరు చెప్పినట్లు మిమ్మల్ని పీడిస్తున్నది ఒక వ్యాధి అంటే అందుకు మనం ఇవ్వ వలసినది చికిత్స, శిక్ష కాదు. అటువంటి లోపాలు తప్పులే కాని, నేరాలు కావు. నేరాలకే శిక్ష ఇవ్వాలి. తప్పులు సరిదిద్దుకోవాలి; తప్పులు క్షమించబడాలి. నేను క్రీస్తు మతాన్ని అనుసరించే వ్యక్తిని. క్షమించినవారి˘ క్షమాపణ లభిస్తుంది. నేను మిమ్మల్ని బతిమాలుకొంటాను: దీన్ని మరచిపోండి. ఇక దీనిగురించి బాధ పడకండి.

మనం ముందు మాట్లాడుకున్నట్లు మీరు నా పుట్టినరోజు పార్టీకి వస్తున్నారు; అవాళ నేను మీ ఆరోగ్యం కోసం తాగుతాను . మీ నిజమైన . . . "

"తెరెసా? నువ్వు ఎంత పెద్ద అత్మ! "

రాత్రి ఎనిమిది గంటలకి ఇంటికి తిరిగి వచ్చిన నాగరాజన్ షెడ్డులో కారుని వదలడానికి తిరిగి చూసినప్పుడు షెడ్డు మూల గడ్డం, మీసాలతో, చింపిరి తలతో కూర్చున్న కన్నయ్యా నిలబడడం చూసారు. కొంచ సేపు కారు లైటు ఆర్పకుండా వాడిని తీవ్రంగా చూసారు. ఆ వెలుగో లేక సిగ్గో - కన్నయ్యా తన మొహాన్ని కప్పుకున్నాడు.

ఇంటి వసారాలో నాగరాజన్ భార్యా, కూతురూ కన్నయ్యా లోపల రాకుండా అడ్డగించే రెండు ద్వార పాలికుల్లాగ నిలబడ్డారు.

" వాడు వస్తే లోపల రావొద్దు అని చెప్పండి" అని నాగరాజన్ వాళ్ళకి ముందే చెప్పి ఉన్నారు.

నాగరాజన్ కారులోనుంచి దిగిన వెంటనే కన్నయ్యా అతని దగ్గరకి వచ్చి ఏడ్చాడు:

"ఏమో తెలియక చేసేసాను . . ఎందుకు చేసేనని నాకే బోధపడదు . . ఆ తప్పు చేసిన తరువాత ఒక్కొక్క నిమిషమూ



దానిగురించే విచారం, ఎటువంటి అనందమూ లేదు . . నాకు బుద్ధి లేదు . . ." అని వాపోతూ నెత్తిలో కొట్టుకున్నాడు.

నాగరాజన్ మౌనంగా తన టైని వదులుకుంటూ వసరాలో ఉన్న ఒక పేము కుర్చీలో కూర్చున్నారు.

అతని భార్యా, కూతురూ లోపలికి వెళ్ళారు; కన్నయ్యా వెలుగులోకి వచ్చి ఎదుట నిలబడ్డాడు.

వాడు ఏమీ అనకుండా తల వంచి నిలబడడం చూసి నాగరాజన్ కి వాడి మీద జాలి కలిగింది. అతను ఆలోచించారు:

" వీడు అసలు దొంగ ఐతే ఇప్పుడు ఎందుకు తిరిగి వచ్చాడు? ఈ ఇంటిలో వీడు పని చేసినట్టు ఎక్కడ పని చేసినా వీడు జీవించగలడు - అందువలన ఉత్తి జీవనోపాయంకోసం వీడు ఇక్కడకి రాలేదు. ఇదిగో నిన్న నుంచి ఇక్కడ ఉండే మల్లె చెట్టులో పువ్వులు కనిపిస్తున్నాయి . . దాన్ని తీసుకొని వచ్చి, ఇక్కడ నాటి దానికి నీరు పోసిన ప్రేమ వీడిని మళ్ళీ ఇక్కడకి తీసుకొని వచ్చిందేమో? . . నేను రోజూ భోజనం చేస్తున్నప్పుడు వీడిగురించి ఆలోచిస్తున్నాను, వాడుకూడా అలాగే నా గురించి చింతిస్తున్నాడేమో? . . ఐతే వాడు ఎందుకు ఆ డబ్బుకి ఆశపడి దాన్ని దొంగలాడి పారిపోయాడు? . . .

"ఏమిరా, నువ్వు నన్ను అడిగి ఉంటే నేను నీకు డబ్బు ఇవ్వనూ? ఎందుకు దొంగలాగ ఇలా చేసావ్?" అని ఇంటిలో ఉన్నవాళ్ళ తృప్తికోసం కొంచం గట్టిగా వాడిని అడిగారు.

"అదే నేను పదే పదే ఆలోచిస్తున్నాను; ఆ బీరువాలో ఆ డబ్బుని చూసినప్పుడు పక్కన ఎవ్వరూ లేరు; ఎవ్వరూ చూడని జాగాలో డబ్బు కనిపిస్తే తీసుకుందాం అనే దొంగ బుద్ధిలో చెక్కేసాను. ఇదేం మొదటి సారా? ఛీ, ఛీ, ఎన్ని సార్లో . . " అని కన్నయ్యా తన్నే తిట్టుకున్నాడు.

ఆ రోజు మధ్యాన్నం తను అదే పరిస్థితిలో ఉన్నది నాగరాజన్కి గుర్తులో వచ్చింది.

" ఇది ఒక వ్యాధిరా," అన్నారు అతను.

"అవును. ఇది ఒక వ్యాధి," అని కన్నయ్యా నెత్తిలో కొట్టుకున్నాడు. " నువ్వు ఏం శిక్ష ఇచ్చినా తీసుకుంటాను . . " అని చేతులు పిసుకుతూ నీళ్ళు కార్చాడు.

నాగరాజన్ ఉత్తికే నవ్వారు:

" వ్యాధికి కావలసింది చికిత్స; శిక్ష కాదు." ఆ మాటలు చెప్తూంటే అతనికే కన్నులు చెమ్మగిల్లాయి.

" నీ వ్యాధి పోయింది; నేను నిన్ను మనసార క్షమించాను, అదే నీకు చికిత్స. దీన్ని ఇదివరకు ఎవరూ నీకు చెయ్యలేదు . . ఇక బాగా ఐపోతుంది . .లోపలికి వెళ్ళు! నువ్వు చేసినది తప్పే,



దానికి శిక్ష ఇవ్వనక్కర లేదు! " అతని మాటలు విన్న అతని భార్యా, కూతురూ " ఇతను ఎంత పెద్ద మనిషి! ఎంత ఉదార స్వభావం ఇతనిది! " అని అతన్ని పొగడారు.

వాళ్ళకేం తెలుసు?

క్షమించబడినవారే క్షమిస్తారు అని.

*****

.